చంద్రఘంటా దేవీ.. కటాక్షించు!

శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. పలు ఆలయాల్లో అమ్మవార్లు మూడోరోజు బుధవారం చంద్రఘంటాదేవి అలకంరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రఘంటాదేవి అలంకారంలోని అమ్మవారిని పూజించటం వల్ల బాధలు, దుఃఖం తొలగిపోయి సుఖసంతోషాలు సిద్ధిస్తాయని పురోహితులు తెలిపారు. – ఆత్మకూరు



కన్యకాపరమేశ్వరి అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకరణలో దర్శనమిస్తున్న దృశ్యం

శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయాల్లో అమ్మవార్లు మూడోరోజు బుధవారం వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మకూరు పట్టణంలోని వాసవీమాత చంద్రఘంటాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అలాగే చౌడేశ్వరిదేవి అమ్మవారు, కిసాన్‌సింగ్ వీధిలోని పార్వతీ మాత అన్నపూర్ణాదేవి అలంకరణతో దర్శనమిచ్చారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మీదేవి అలంకరణతో, జంబులమ్మ ఆలయంలో అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శివాలయాల్లో పార్వతీమాతగా భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తబస్టాండు శివాలయంలోనూ, వాసవీమాత అమ్మవారి శాలలోనూ మహిళలు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.



అన్నపూర్ణాదేవిగా చౌడేశ్వరి అమ్మవారు



అన్నపూర్ణాదేవిగా పార్వతీమాత

● బండి ఆత్మకూరు: ఓంకార క్షేత్రంలో కొలువైన అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఓంకార క్షేత్రానికి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఓంకార సిద్ధేశ్వర స్వామికి అభిషేకాలు చేశారు.



● నందికొట్కూరు: పట్టణంలోని చక్ర సహిత వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు మూడో రోజుకు చేరుకున్నాయి. అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అలాగే చౌడేశ్వరి దేవి ఆలయంలోని అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజించారు. మిడుతూరులోని వాసవీ కన్యకా అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



అన్నపూర్ణ దేవిగా కన్యకా పరమేశ్వరి



అన్నపూర్ణ దేవిగా చౌడేశ్వరి అమ్మవారు



మిడుతూరులో ..

● వెలుగోడు: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, వేల్పనూరు అంకాల పరమేశ్వరి ఆలయాల్లో దేవతామూర్తులు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ మాత ఆలయంలో లలితాదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. పురోహితులు తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. వేల్పనూరులో చంద్రాఘంటాదేవి అలంకరణలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు.



● కొత్తపల్లి: కొలనుభారతి దేవి అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించి పూజించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రాతఃకాలం నుంచి సాయంత్రం వరకు వివిధ పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలను నిర్వహించారు.



● పాములపాడు: స్థానిక చౌడేశ్వరీ మాతా ఆలయంలో అమ్మవారు కాత్యాయినీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కాయ, కర్పూరాలు సమర్పించారు. భక్తులకు పురోహితులు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.



● జూపాడుబంగ్లా: స్థానిక క్వార్టర్స్‌లోని సరస్వతీ అమ్మవారు చంద్రఘంటాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తాటిపాడులోని దుర్గాదేవి అమ్మవారిని అన్నపూర్ణమాతగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



మహానందిలో శతచండీయాగం

మహానంది: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడో రోజు స్థానిక శతచండీయాగశాలలో ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర అవధాని, రుత్వికులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. శతచండీయాగంలో పలు ప్రాంతాలకు చెందిన ఉభయ దాతలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. మహానందిలో చంద్రఘంట దుర్గగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు చంద్రప్రభ వాహనంపై మాడవీధుల్లో విహరించారు. బుక్కాపురంలోని దుర్గామాత.. అన్నపూర్ణాదేవిగా పూజలందుకున్నారు.



మహానందిలో చంద్రఘంట దుర్గగా దర్శనమిచ్చిన అమ్మవారు

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, ఘణపురం, సంకిరేణిపల్లె, బీరవోలు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి పూజించారు. అమ్మవారి స్తోత్రాలను ఆలపించి తరించారు. పూజా కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



క్లుప్తంగా

సంప్రదాయబద్ధంగా కుమారీ పూజ



చిన్నారికి పండ్లు అందిస్తున్న అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దసరా మహోత్సవాల్లో భాగంగా నిర్వహించే కుమారీ పూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. రెండు నుంచి పదేళ్ల వయస్సు ఉన్న బాలికలకు పూలు, పండ్లు, వస్త్రాలు సమర్పించి పూజించారు. కుమారీపూజ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యమైన సంప్రదాయం. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు



టీకా వేస్తున్న డాక్టర్ జ్యోత్స్నాదేవి

బండి ఆత్మకూరు: మండలంలోని బోధదనం, బి.కోడూరు గ్రామాల్లోని పశువులకు బుధవారం పశువైద్యులు అనూష, జ్యోత్స్నాదేవి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గురువారం జి.సి పాలెం, ఏ.కోడూరు గ్రామాల్లో పశువులకు టీకాలు వేయనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న బీజేపీ శ్రేణులు

నందికొట్కూరు: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహం సమీపంలో బీజేపీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ప్రారంభించారు. అనంతరం బీజేపీ శ్రేణులు మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు షభానా, శ్రీనివాసగౌడ్, చల్లా దామోదర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, కృష్ణయ్య యాదవ్, భాను, వెంకటేష్, రేవంత్, జస్వంత్, చందు పాల్గొన్నారు.

పక్కా గృహం కోసం దరఖాస్తు చేసుకోండి



పక్కా గృహ నిర్మాణాలపై అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ పీడీ హరిగోపాల్

నందికొట్కూరు: సొంత స్థలం ఉన్న వారు పక్కా గృహం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హరిగోపాల్ సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పీఎంఏవై 2.0 కింద అంగీకార్ ప్రోగ్రామ్‌పై ఆయన అవగాహన కల్పించారు. పక్కా గృహం నిర్మించుకునే లబ్ధిదారులు ఇంటి స్థలం డాక్యుమెంట్‌తో హౌసింగ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశీలించి తప్పని సరిగా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్ బేబి, హౌసింగ్ డీఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సర్వేలన్నీ వేగవంతం చేయాలి

పాములపాడు: జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వేలన్నీ వేగవంతం చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని జూటూరు-2(తుమ్మలూరు) గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరుపట్టీని పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. సర్వేల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. సమయపాలన పాటించాలని సూచించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



మహానందిలో కళాకారుల ప్రదర్శనలు

మహానంది: దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి మహానందిలో హైదరాబాద్ నగరానికి చెందిన శ్రీ కళానిధి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కళా ప్రదర్శనల అనంతరం ఆలయ పండితులు, అధికారులు కళాకారులను అభినందించారు.

క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

జూపాడుబంగ్లా: మహిళలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు సభా, గంగాధర్ తెలిపారు. బుధవారం జూపాడుబంగ్లా, తంగడంచ, ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో స్వస్త్ నారీ స్వశక్తపరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నోట్లో పుండ్లు రావటం, రొమ్ములో గడ్డలు ఏర్పడటం, గైనిక్ సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. అనంతరం 100 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మొట్టె బాలయ్య, హెల్త్‌సూపర్‌వైజర్లు రాముడు, విజయలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి మణికంఠ, ఆరోగ్య కార్యకర్తలు నాగజ్యోతి, శ్రీలత, ఆశావర్కర్లు సుమలత, నాగలక్ష్మి, అనసూయమ్మ, మనోహరిణి, అంగన్‌వాడీ వర్కర్ వెంకటరమణమ్మ పాల్గొన్నారు.



మహిళలకు చికిత్సలు చేస్తున్న డాక్టర్ సభ

భూములపై విచారణ



గిరిజనులతో భూముల సమాచారం సేకరిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండల పరిధిలోని ముసలిమడుగు గూడెంకు చెందిన గిరిజనుల భూములపై ఐటీడీఏ ఏపీఓ సురేష్ కుమార్, తహసీల్దార్ ఉమారాణి బుధవారం అటవీ శాఖ అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన 9 మంది గిరిజన కుటుంబాలకు వారి జీవనోపాధి కోసం 38.37 ఎకరాల భూమిని ఐటీడీఏ అధికారులు కేటాయించారన్నారు. కాగా అటవీ శాఖ అధికారులు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆ భూముల్లో వివిధ రకాల మొక్కలు నాటడంతో ఐదేళ్లుగా గిరిజనులు పోరాటం చేస్తున్నారన్నారు. ఇటీవల పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పొలాలను కొలతలు వేయించామన్నారు. పూర్తి నివేదికలను కలెక్టర్‌కు పంపుతామన్నారు.

బంగారు కుటుంబాల వివరాలు ఆన్‌లైన్ చేయండి

జూపాడుబంగ్లా: పీ4 సర్వేను వేగవంతం చేసి బంగారు కుటుంబాల వివరాలను త్వరగా ఆన్‌లైన్ చేయాలని ఏఎస్‌ఓ హనుమంతు, మాస్టర్ ట్రైనర్స్ మద్దిలేటి, సురేష్, తిప్పన్న, పుల్లయ్య సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పీ4 సర్వేపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీ4 సర్వే చేసేటప్పుడు గ్యాస్ కనెక్షన్, ఫోర్‌వీలర్, బ్యాంకు ఖాతా, కుళాయి కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ లేని కుటుంబాలను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. అలాంటి వారిని గుర్తించి వారి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. గుర్తించిన బంగారు కుటుంబాలకు మానసికంగా, ఆరోగ్య, విద్యా పరంగా చేదోడునిచ్చి, అండగా నిలిచే ధనికులు, ఎన్‌ఆర్‌ఐ, భూస్వాముల సహకారం తీసుకుని వారు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఏఓ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ అన్వర్‌సాధిల్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడే స్పందించాలి

నందికొట్కూరు: ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాల్సిన బాధ్యత పోలీసుపై ఉందని రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మిడుతూరు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. పరిసరాలను ఆయన పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వహించాలని ఎస్ఐ ఓబులేసుకు సూచించారు.



సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం

సంక్షిప్తం

వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

ఆత్మకూరు: రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి సూచించారు. బుధవారం ఆయన బైర్లూటీ గ్రామంలో చెంచు రైతులతో సమావేశమయ్యారు. ధాత్రీ అబజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం కింద చెంచు రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ హేమలత, ఏఈఓ సతీష్, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ సర్జన్ అప్సర్ అలీ, ఉద్యానవన సహాయ సంచాలకులు బాలసుబ్రహ్మణ్యం, ఐటీడీఏ పీహెచ్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతి మహిళ అక్షరజ్ఞానాన్ని కలిగి ఉండాలి

జూపాడుబంగ్లా: ప్రతి మహిళ తప్పనిసరిగా అక్షరజ్ఞానాన్ని కలిగి ఉండాలని వయోజన విద్యాశాఖ స్టేట్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, డీడీ భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమంపై వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వయోజన విద్యా కేంద్రాల వలంటీర్లు గ్రామాల్లోని అక్షరజ్ఞానం లేని వయోజనులకు క్రమం తప్పకుండా అక్షరాలు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఏపీఎం అంబమ్మ, క్లస్టర్ కోఆర్డినేటర్స్, వీఓఏ లు, వలంటీర్లు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వాలి

ఆత్మకూరు: అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా నాయకులు వీరన్న, కె.పి. రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

సభను జయప్రదం చేద్దాం

బండి ఆత్మకూరు: అక్టోబర్ 12న జిల్లా కేంద్రంలో జరగబోయే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డాకుల శివ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు అడ్డాకుల సుబ్బరాయుడు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ సభ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

నేడు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం

వెలుగోడు: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ నినాదంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాలను శుభ్రపరచనున్నట్లు తెలిపారు.

సచివాలయసిబ్బంది కృషి కీలకం

పాములపాడు: పేదరిక నిర్మూలనలో సచివాలయ సిబ్బంది కృషి కీలకమని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక సర్వ సభసమావేశ భవనంలో పీ4 శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ 4 సర్వే లక్ష్యం పేదరికంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని గుర్తించి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయాలన్నారు.అనంతరం పీ 4 సర్వేలో గృహాల గుర్తింపు, లబ్ధిదారుల ఎంపిక, డేటా ఎంట్రీ విధానం, సంక్షేమ పథకాల అమలు తీరుపై మాస్టర్ ట్రైనర్లు అబ్దుల్ సలాం, జిలానీబాషా, గౌస్ శిక్షణ ఇచ్చారు.

కార్యక్రమం వాయిదా

పాములపాడు: ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించాల్సిన స్వామిత్వ వెక్టరైజేషన్ కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్ కార్యక్రమం ఉన్న కారణంగా 25, 26 తేదీల్లో నిర్వహించాల్సిన ఓఎస్‌ఆర్ మండల స్థాయి శిక్షణను అక్టోబర్ 7, 8 తేదీలకు వాయిదా వేస్తున్నామన్నారు.

వేరేఊళ్లకు వెళ్లేవారు సమాచారం ఇవ్వండి

ఆత్మకూరు: దసరా సెలవులకు ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊళ్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ రాము సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తాళాలు వేసి వెళ్లిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు చోరీలకు పాల్పడుతున్నారన్నారు. ముందుగా పోలీసులకు సమాచారం ఇస్తే ఆయా ఇళ్లపై నిఘా ఉంచుతామన్నారు. విహార యాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు లొకేషన్ ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండటంతో ఇదే అదునుగా భావిస్తున్న దొంగలు చోరీలకు పాల్పడుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అలా ఫొటోలు పోస్ట్ చేయవద్దన్నారు.

తెగుళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తపల్లి: తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిని అమీరున్నీసా బేగం రైతులకు సూచించారు. బుధవారం పెద్ద గుమ్మడాపురం గ్రామ సమీపంలోని వరి పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

ఆత్మకూరు: పట్టణ పరిధిలోని ఆర్టీటీ కాలనీలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, మండల కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం వారు ఆర్టీటీ కాలనీలో పర్యటించి అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రషీద్, మున్సిపల్ ఏఈ ఓబులేష్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామ్‌నాయక్, సురేంద్ర, నాగేశ్వర రావు, మాదన్న, ఎల్లయ్య, సురేష్, నాగరాజు, బొల్లూరి రమణ, సుంకన్న పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ఆత్మకూరు: మహిళల ఆరోగ్యమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ నాయకురాలు మోమిన్‌షభానా అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ రాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్లు కవిత, చిరంజీవి, షౌకత్, ఇక్బాల్, మస్తాన్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు పూర్తిగా చెల్లించాలి

కొత్తపల్లి: స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశుధ్య కార్మికుల సంఘం (సీఐటీయూ) మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.రాజారావు, బి.హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీఓ మేరీకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి గ్రామాల్లో ఉన్న మురుగునంత శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే స్వచ్ఛభారత్ కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా ఇవ్వాలన్నారు. కొన్ని గ్రామాల కార్మికులకు రెండేళ్లుగా వేతన ఇవ్వకపోవడం తగదన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి స్వచ్ఛభారత్ కార్మికుల వేతన బకాయి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు పి.రవి, శ్రీరాములు, శిఖామణి, చెన్నయ్య, సుబ్బన్న, వెంకటేశ్వర్లు, రాజేష్ పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

● జూపాడుబంగ్లా: గ్రీన్‌అంబాసిడర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్ణ బుధవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంపీడీఓ కార్యాలయ ఏఓ మధుసూదన్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రీన్‌అంబాసిడర్లు తిరుపాలు, రంగస్వామి, సువార్తమ్మ, వెంకటలక్ష్మమ్మ, సంతోషమ్మ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

బండి ఆత్మకూరు: సాగుచేసిన పంటలను ఈనెల 30లోపు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ పవన్‌కుమార్ రైతులకు సూచించారు. బుధవారం సంత జూటూరు, బోధదనం గ్రామాల్లో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,530 టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. యూరియాతోపాటు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు మార్క్‌ఫెడ్ ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సునందన, ఆయుష్ రామకృష్ణ, ఎంపీఈఓ అంజలి, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చౌడయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కొత్తపల్లి: బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ సూచించారు. సింగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండడానికి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రంగముని,



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

నందికొట్కూరు: దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగముని తెలిపారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లుగా చేరి సమాజ సేవకు పునరంకితం కావాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అన్వర్ హుసేన్, ఖాజా హుసేన్, పరిమళాదేవి, భాస్కర్, రవి, రఘుపతి, పర్వీన్, చిట్టెమ్మ పాల్గొన్నారు.

● ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ శత జయంతి సందర్భంగా బుధవారం జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ శత జయంతి వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జాతీయసేవా దినోత్సవాన్ని ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా లాభాపేక్ష లేకుండా శ్రమదాన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతిబాయి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌనికృష్ణ, సీనియర్ అధ్యాపకులు విద్యాసాగర్, వెంకటసాగర్ పాల్గొన్నారు.

● శ్రీశైలంప్రాజెక్ట్: జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని బుధవారం శ్రీశైలంప్రాజెక్ట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులతో అధ్యాపకులు, సిబ్బంది పంచుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థి చదువుతో పాటు సామాజిక సేవా భావాన్ని కలిగి ఉండాలనే లక్ష్యంతో కళాశాలల స్థాయి నుంచి జాతీయ సేవా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకంలో ఉన్న సభ్యులైన విద్యార్థులు స్థానిక, జాతీయ విపత్తుల సమయాలలో ప్రజల సేవార్థం పనిచేస్తున్నారన్నారు. రక్తదానం చేయడం, పరిసరాలను పరిశుభ్రం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హుస్సేన్‌బాషా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎం.బుచ్చయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



సామాజిక సేవపై మాట్లాడుతున్న విద్యార్థిని